## కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రూ.16లక్షల సాయం



4

కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
సోమవారం 07 అక్టోబర్ 2024
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# వాట్సాప్‌లో యుద్ధం

- టి. ఉద్యోగుల జేఏసి స్టీరింగ్‌లో విభేదాలంటూ పోస్టులు
- జేఏసిలో తీసుకున్న నిర్ణయ పాలు లేదా ఎప్పటికప్పుడు
- గత ప్రభుత్వ పెద్దలకు సమాచారం చేరవేత..?

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

టి. ఉద్యోగుల జేఏసి స్టీరింగ్‌లో విభేదాలంటూ వాట్సాప్ గ్రూపుల్లో పోస్టులు సంచలనంగా మారాయి. ఆదివారం పలు వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొట్టిన ఈ పోస్టుకు సంబంధించి వివరాలు ఉన్నవి ఉన్నట్టు..... ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల సాధన కోసం ఏర్పాటు చేసుకున్న తెలంగాణ ఉద్యోగుల జేఏసి స్టీరింగ్‌లో విబేధాలు బయటపడు తున్నాయంటూ 205 సంఘాలతో ఏర్పాటైన ఈ జేఏసికి చైర్మన్‌గా మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్‌గా ఏలూరి శ్రీనివాసరావులను గతంలో ఉద్యోగ సంఘాల నాయకులు ఎన్నుకున్నారు. ఈ జేఏసికి 3 లక్షల మంది ఉద్యోగులు, 3,50,000 లక్షల పెన్షనర్‌ల మద్ధతు ఉంది. అయితే ఈ జేఏసిలో ఒక నాయకుడంటే మరొక నాయకుడికి గిట్టడం లేదు. ఈ నేపథ్యంలోనే జేఏసిలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా వెంటనే దానిని లీక్ చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

దీంతోపాటు ఈ జేఏసిలో ఉన్న కొన్ని ఉద్యోగ సంఘాల నాయకులు గత ప్రభుత్వంతో అతి సన్నిహితంగా మెలిగారని ప్రస్తుతం వారంతా బిఆర్‌ఎస్ నాయకులతో టచ్‌లో ఉండడంతో పాటు ఈ జేఏసిలో జరుగుతున్న పరిణామాలను, ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయాలను ఎప్పటికప్పుడు గత ప్రభుత్వ పెద్దలకు తెలియచేస్తున్నట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం సైతం ఈ జేఏసిలో ఉన్న కొన్ని సంఘాల్లోని నాయకుల తీరుపై గుర్రుగా ఉన్నట్టుగా తెలిసింది. ఇప్పటికే ఇంటెలిజెన్స్ రిపోర్టును తెప్పించుకున్న ప్రభుత్వం, ఈ జేఏసిలోని కొన్ని సంఘాల నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని గుర్తించింది.

**రెండు డిఏలను కూడా ఇప్పించలేని**

దీంతో పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఈ జేఏసి నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా ఆ విషయాల గురించి మిగతా 2లో..

## అట్టహాసంగా అక్షర స్టడీ స్పేస్ ప్రారంభం

- ముఖ్య అతిథిగా ఎంపీ వద్దిరాజు

2





## పాలకుల నిర్లక్ష్యం వల్లే ప్రజలకు శాపాలు !

3

- అభివృద్ధికి నోచుకోని పల్లెలు !!
- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు

## అంబరం తాకిన సంబురం

- టి ఎన్ జి ఓస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుక...
- టి ఎన్ జి ఓస్ భవన్ లో జాతరను తలపించిన ఐదోరోజు బతుకమ్మ...

2



# వాట్సాప్‌లో యుద్ధం

(మొదటిపేజీ తరువాయి..)

ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆ జేఏసిలోని కొన్ని సంఘాల నాయకులు బాహాటంగా పేర్కొనడం విశేషం. ఇప్పటికే కొందరు మంత్రులు సైతం జేఏసిలోని కొన్ని సంఘాల నాయకుల తీరు గురించి బాహాటంగా హెచ్చరించారని, పద్ధతి మార్చుకోవాలని సూచించినా ఆ సంఘాల్లోని నాయకుల్లో మార్పురావడం లేదని అందుకే ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సైతం లైట్‌గా తీసుకుంటుందని ఈ జేఏసికి చెందిన కొందరు ఉద్యోగ సంఘాల నాయకులు పేర్కొంటుండడం విశేషం. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద ఉద్యోగులకు సంబంధించి 5 డిఏలు పెండింగ్ ఉండగా ప్రస్తుతం దసరాకు రెండు పెండింగ్ డిఏలైనా ఈ జేఏసి నాయకులు ప్రభుత్వం నుంచి ఇప్పించాలని ప్రయత్నం చేస్తున్నా అది కూడా సాధ్యం కావడం లేదు. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రోజురోజుకు ఈ జేఏసిలో విభేదాలు బహిర్గతం అవుతున్నాయి. కొందరు ఉద్యోగ సంఘాల నాయకులు చేసిన తప్పిదాల వల్ల ప్రభుత్వం వద్ద తమకు చెడ్డపేరు వస్తుందని కొందరు జేఏసి నాయకులు పేర్కొంటున్నారు.

**గత ప్రభుత్వ పెద్దలతో రెగ్యులర్‌గా**

ఇలా ఈ జేఏసిలో ఉన్న సంఘాలకు చెందిన చాలా ఉద్యోగ సంఘాల నాయకులు గత ప్రభుత్వ పెద్దలతో రెగ్యులర్‌గా టచ్‌లో ఉన్నారని తెలుస్తోంది. ఎప్పటికప్పుడు ఈ ఉద్యోగ సంఘాలు నాయకుల గురించి ఇంటెలిజెన్స్ రిపోర్టు తెప్పించుకుంటున్న ప్రభుత్వం వారిలో మార్పు రానంత వరకు సమస్యలను అలాగే పెండింగ్‌లో పెడుతుందని ఉద్యోగులు సైతం వాపోతున్నారు. గుర్తింపు పొందిన 7 ఉద్యోగ సంఘాలైన టిఎన్జీఓ, టిజిఓ, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం, టిఆర్‌టియూ, యూటిఎఫ్, ఎస్‌టియూ, టిఆర్‌టిఎఫ్, టీచర్లు, లెక్చరర్లు, ఉపాధ్యాయ సంఘాలైన ఈఎస్‌పిసి, టిటిజేసి, జాక్టో, టిఏజేఏసి, రెవెన్యూ సంఘాలతో పాటు పలు సంఘాల నాయకులకు చెందిన నాయకుల్లో కొంతమంది ఈ విధంగా గత ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉంటూ ప్రస్తుత ప్రభుత్వంపై బాహాటంగా విమర్శలు చేస్తున్నారని, దీంతోపాటు ప్రభుత్వం గురించి చెడుగా ప్రచారం చేస్తున్నారని ఈ జేఏసికి చెందిన కొన్ని సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో ప్రభుత్వం నుంచి ఉద్యోగులకు సంబంధించిన సమస్యలపై ఎలాంటి సానుకూలత రాదని, ఉద్యోగులు మరింత ఇబ్బందిపడే అవకాశం ఉందని ఉద్యోగ సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా గత ప్రభుత్వంతో టచ్‌లో ఉన్న వారిని ఆయా సంఘాల నుంచి తొలగించి ఉద్యోగులకు మేలు చేసే నాయకులను ఎన్నుకోవాలని పలువురు ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. 15 రోజుల క్రితం రెవెన్యూ సంఘాలతో మంత్రి పొంగులేటి సమావేశం నిర్వహించినప్పుడు గత ప్రభుత్వం వాసనలు విడనాలని మంత్రి సున్నితంగా హెచ్చరించారు. ఇలా పలువురు మంత్రులు కూడా కొన్ని ఉద్యోగ సంఘాల నాయకుల తీరు గురించి హెచ్చరించినా వారిలో మార్పు రాకపోవడం విశేషం.. ప్రస్తుత జే ఏ సి లోని ముఖ్య నాయకులు దొడ్డి దారిలో నాయకులుగా ప్రకటించుకోవడం వారి పై పలు అవినీతి అక్రమ సంపాదనల ఆరోపణలు పాటు పలు క్రిమినల్ కేసులు కోర్ట్ లలో పెండింగ్ లో ఉండటం కూడా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెనకడుగు వేయటంలో ప్రధాన కారణంగా ఉద్యోగులలో చర్చ జరుగుతుంది. ఈ పరిస్థితులలో లచ్చిరెడ్డి నాయకత్వంలో కొత్తగా ఏర్పడిన జె ఏ సి కి ప్రభుత్వ మద్దత్తు ఉన్నట్టు గా ఉద్యోగ వర్గాల్లో చర్చ నడుస్తుండటం తో పాటు, నూతన జె ఏ సి కూడా ఉద్యోగ సమస్యలపై చిత్తశుద్ధితో పని చేస్తుండటం ,దానిలో భాగంగా ఈ హెచ్ ఎస్ తదితర విషయాలలో సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి సానుకూల ప్రకటనలు తీసుకురావటం పై పలువురు ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులూ నూతన జే ఏ సి వైపు మొగ్గ చూపటం విశేషం.

## అట్టహాసంగా అక్షర స్టడీ స్పేస్ ప్రారంభం

- ముఖ్య అతిథిగా ఎంపీ వద్దిరాజు




**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర హైదరాబాద్ దోమలగూడలోని అరవింద్ నగర్ లో ఆదివారం అక్షర స్టడీ స్పేస్ ను ప్రారంభించారు. ఈ స్టడీ స్పేస్ పోటీ పరీక్షలకు హాజరయ్యే యువత కోసం ఏసీతో పాటు అనువైన కుర్చీలు, టేబుల్స్ తో సౌకర్యవంతంగా ఏర్పాటైంది. ఎంపీ రవిచంద్ర చిరకాల అభిమాని, మున్నూరుకాపు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి అనిల్ పటేల్ దీన్ని నెలకొల్పారు. యువత పోటీ పరీక్షలకు ప్రశాంత వాతావరణంలో సంసిద్ధు లయ్యేందుకు గాను అనిల్ ఇంతకు ముందు 2 స్టడీ హాల్స్ నెలకొల్పారు. ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్ తో కలిసి దీన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన సందర్భంగా మున్నూరుకాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ తన అనుచరులతో కలిసి టపాకాయలు కాల్చుతూ, వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి తన గోత్ర నామంతో పూజ చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎంపీ రవిచంద్ర, సుధీర్ కుమార్ లను సంజీవ్, అనిల్, యాద క్రాంతి, సీహెచ్.మహేందర్, మామిడి బాలకృష్ణ, సంజీవ్, అశోక్ రెడ్డి,శ్రీను, రమేష్, శ్రీకాంత్ రెడ్డి, నవీన్, చందు, కిశోర్, హుస్సేన్ తదితరులు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర అనిల్, సంజీవ్,క్రాంతిలతో పాటు వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు, డెకరేషన్ గన్స్ పేల్చారు.

# అంబరం తాకిన సంబురం

- టి ఎన్ జి ఓస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుక...
- టి ఎన్ జి ఓస్ భవన్ లో జాతరను తలపించిన ఐదోరోజు బతుకమ్మ...





**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

టి ఎన్ జి ఓస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అట్ల బతుకమ్మ వేడుక అత్యంత ఘనంగా, వైభవంగా జరిగింది. జిల్లా కలెక్టర్ మిజమ్ముల్ ఖాన్ ఆదేశాల మేరకు టి ఎన్ జి ఓస్ భవన్ లో ఆదివారం సాయంత్రం జిల్లా కమిటీ అత్యంత వైభవంగా నిర్వహించింది . ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళలు పెద్దఎత్తున ఉత్సాహంగా,, భక్తిశ్రద్ధలతో పాల్గొని గీతాలు ఆలపిస్తూ బతుకమ్మ ఆడారు.తోలుత ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభసుచకంగా గౌరమ్మకు కుంకుమ, పసుపు సమర్పించి బతుకమ్మ వేడుకను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్న మహిళలతో కలిసి భక్తితో బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్య అతిధి టి జి ఈ జె ఏ సి సెక్రటేరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, 54వ వార్డు కార్పొరేటర్ మిక్కిలినేని మంజులనరేందర్, పాల్గొని గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణా సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకను నూతన ప్రభుత్వం ఆధ్వర్యంలో బతుకమ్మను ఘనంగా జరుపుకునే అవకాశం కలిపించినందుకు ఏలూరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులకు కృత్ఞతలు తెలిపారు. జిల్లా అధికారుల సహకారంతో తెలంగాణా లో అత్యంత ప్రతిష్టత్మాకమైన బతుకమ్మ పండుగను జరిపేందుకు జిల్లా కలెక్టర్ టి ఎన్ జి ఓస్ యూనియన్ కు అవకాశం కలిపించడం పట్ల తామంతా యావత్ ఉద్యోగులంతా హర్షంవ్యక్తం చేస్తున్నారన్నారు. తమ ఆహ్వానాన్ని మన్నించి బతుకమ్మ వేడుకకు హాజరైన ప్రతీ ఉద్యోగికీ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఓ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు, వేలాద్రియూనియన్ నాయకులు కొణిదెన శ్రీనివాస్, జడ్ జయపాల్ విజయకుమార్, ఎస్ లలితకుమారి, కొమరగిరి దుర్గాప్రసాద్, పొట్టపెంజర రామయ్య, గుంటుపల్లి శ్రీనివాస్, వల్లపు వెంకన్న, సలాం, తాల్లూరి శ్రీకాంత్, సగ్గుర్తి ప్రకాష్, బుసా చంద్రశేఖర్, పెద్దినేని రాధాకృష్ణ , రవిచంద్ర, కొప్పుల దిలీప్, సెర్ఫ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు జంగం లక్ష్మన్ రావు, కందుల విజయ్, భవాని, వీణా, రవి, మన్మధరావు, ప్రవీణ్,శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

**బతుకమ్మ వేడుక ప్రతీ ఇంటి పండుగ...ఏలూరి...**

బతుకమ్మ పండుగ ప్రతీ ఇంటి పండుగ అని ఏలూరి పేర్కొన్నారు. టి ఎన్ జి ఓస్ ఆధ్వర్యంలో భవన్ లో ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాయలాడుతూ బతుకమ్మ విసిష్టతను వివరించారు. ప్రతీ ఉద్యోగి భక్తితో, ఆనందంతో పాల్గొనే పండుగ బతుకమ్మ అని పెర్కొన్నారు.

## ప్రజా సమస్యలపై ఆందోళనలు: వై.విక్రమ్




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు ప్రజా సమస్యలపై ఆందోళనలు చేసి పరిష్కారం చేయాల్సిన అవసరం ఉంది అని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ తెలిపారు. ఆదివారం ఎన్ ఎస్ టీ రోడ్ లో 51, 52 డివిజన్లు శాఖ మహాసభలు ఘనంగా జరిగాయి. పార్టీ జెండాను సీనియర్ నాయకుడు బుడేన్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వై విక్రమ్ మాట్లాడుతూ వీధిలైట్లు, డ్రైనేజీ, అంతర్గత రహదారులు సరిగా లేకపోవడంతో 51, 52 డివిజన్లు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని తెలిపారు. స్థానికంగా ప్రజా సమస్యలపై ఆందోళనలు నిర్వహించి సమస్యలు పరిష్కారం చేసుకోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు. నగరంలో వెంటనే అర్హత వున్న వారికి రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి ఎన్ ఎస్ టీ రోడ్ సరితా క్లీనిక్ సెంటర్ వరుకు 100 అడుగుల రోడ్ విస్తరణ చేయాలి అని డిమాండ్ చేశారు. పాత బస్టాండ్ నుంచి నూతన బస్టాండ్ కు వెళ్ళడానికి ఎన్ ఎస్ టీ రోడ్ కీలకమైనది అని వెంటనే రోడ్ వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో స్థానిక ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, నాయకులు దేవళ్ళ వీరబాబు, భద్రం , పెద్ద హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు నూతన 51, 52 డివిజన్లు శాఖ కార్యదర్శులు గా చిన్న హుస్సేన్, మల్లికార్జున్ రెడ్డి ఎన్నిక అయ్యారు.

## ఉదారత చాటుకున్న భాగం ఫౌండేషన్...

- గుండె ఆపరేషన్ చేయించుకున్న చిన్నారికి 10 వేలు ఆర్థిక సాయం



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి :** భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ మరోసారి ఉదారతను చాటుకున్నారు. గుండె ఆపరేషన్ చేయించుకున్న చిన్నారికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ, 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన చిన్నారి పొదిలం రోహిత్ కి గుండెలో రంధ్ర ఉండటంతో ఇటీవల శాస్త్ర చికిత్స చేయించుకున్నాడు. చిన్నారి వివరాలు తెలుసుకున్న భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ చిన్నారికి వైద్య ఖర్చుల నిమిత్తం సాయమందించేందుకు ముందుకొచ్చారు. అనుకున్నదే తడవుగా రోహిత్ ని పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. చిన్నారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు భాగం రాకేష్ సేవ గుణాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. భాగం సేవా ఫౌండేషన్ ద్వారా చదువులో రాణిస్తున్న పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, ప్రోత్సాహక నగదు బహుమతులతో పాటు పేదలకు నిత్యవసరాల పంపిణీ, ఇతర సేవా కార్యక్రమాలను ముమ్మరంగా కొనసాగిస్తున్న భాగం సేవా ఫౌండేషన్ సభ్యులను పలువురు అభినందిస్తున్నారు. ఈ సేవా కార్యక్రమంలో అల్లిక కాశయ్య, ప్రభాకర్ మర్రి హరీష్, గోపి, వెంకటకృష్ణ, కార్తీక్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మొల్లమాంబ కుమ్మరి సంఘం నూతన కమిటీ ఎన్నిక





**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** శ్రీ మొల్లమాంబ కుమ్మరి సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ నెంబర్ (190/22) గౌరవ అధ్యక్షులు అయిన సిలివేరి జనార్ధన్ ఆధ్వర్యంలో నూతన కార్యకవర్గం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా మొగిలిచర్ల సైదులు జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి చంద్రశేఖర్, జిల్లా కోశాధికారి చలిగంటి భిక్షమయ్య, టౌన్ ప్రెసిడెంట్ ఖమ్మంపాటి రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి మల్లెల రాధాకృష్ణ, జిల్లా యూత్ అధ్యక్షులు దరిపెల్లి వీరబాబు, టౌన్ కార్యదర్శి కొత్తపల్లి సర్వయ్య, జిల్లా మీడియా విభాగం చేతరాజు చందు, స్టేట్ ఐటీ అండ్ డెవలప్మెంట్ విభాగం చలిగంటి శ్రీనివాస్ రావు %ద%బొడ్డుపల్లి రమేష్, ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ విభాగం పొరల్ల శంకర్, జిల్లా గౌరవ సలహాదారుడు తిగుళ్ల వెంకటరమణ, జిల్లా మీడియా విభాగం డెవలప్మెంట్ బాడిషా హరీష్, గౌరవ మండల అధ్యక్షులు గుమ్మడిదల వెంకటనారాయణ, సిలువేరు బుచ్చి రాములు, సోమనపల్లి వెంకటేశ్వర్లు, కొలిచాల స్వామి, కొల్లూరు పరశురాములు, రూరల్ మండల కార్యదర్శి తిరుమలాయపాలెం కార్యదర్శి మల్లెల వీరబాబు దిగుంట్ల వెంకటేశ్వర్లు, మధిర కార్యదర్శి చంటి, గౌరవ సలహాదారుడు కోరంపల్లి శ్రీనివాస్ రావు, సభ్యులు కుల బంధువులు హాజరయ్యారు.

# పాలకుల నిర్లక్ష్యం వల్లే ప్రజలకు శాపాలు !

- అభివృద్ధికి నోచుకోని పల్లెలు !!
- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ బజార్ శాఖ మహాసభ పల్లెపు ఏడుకొండలు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముందుగా పార్టీ సీనియర్ నాయకులు బత్తుల ప్రమీల పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులు, పార్టీ అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ పాలకులు నిర్లక్ష్య తోటే ప్రజాభివృద్ధి ఆగిపోయిందని అన్నారు. గ్రామాల్లో మున్సిపాలిటీల పరిధిలోని గ్రామాల్లో స్థానిక సమస్యలు గాలికి వదిలేసారని, ప్రజాభివృద్ధి పట్టకపోగా ప్రభుత్వ ఆస్తులు కాపాడుకొని లేని స్థితిలో పాలకవర్గాలు, ప్రభుత్వ అధికారులు ఉన్నారని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరిం చలేని పరిస్థితిలో ప్రజల ఆలోచనలను పక్కకు మళ్ళించే ప్రయత్నం చేస్తూ ప్రస్తుతం హైడ్రా పేరుతో ప్రభుత్వం ప్రచారం చేస్తుందని, గత ప్రభుత్వాలకు ఇప్పుడు జరుగుతున్న హైడ్రా గురించి తెలియదని, పర్మిషన్ లేకుండా ప్రభుత్వ పాలక వర్గాల కనుసన్న ల్లో ఈ దందా జరిగిందని అన్నారు. తండ్రి హయాం లో బావులు తవ్వితే కొడుకు తాడు చాలదని పుడ్చీన చందంగా ఈ రోజు రహదారులను కూడా కబ్జా చేసే పరిస్థితి దాపురించిందని, ప్రజలకు అనేక ఆచారాలు కట్టుబాట్లు ఉంటాయని, వాటికి అనుగుణంగా చనిపోయిన తర్వాత దాహన సంస్కరణకు ఆనాడు ముందుచూపుతో ప్రభుత్వాలు స్థలాలు కేటాయింపు జరిగితే, ఈనాడు ఆ స్థలాల దారులను కూడా ఆక్రమించుకొనే పరిస్థితి దాపురి చ్చిందన్నారు. అధికారులు, పాలకవర్గాలకు తెలిసిన నిమ్మకు నేరెత్తినట్లు ఉంటున్నారని, ప్రజా ఆగ్రహం ముందు ఎవరు తట్టుకోలేని, అదే ఆచరణలో పొరుగు దేశాలలో రుజువతుందని అన్నారు. ఇప్పటికైనా స్థానిక సంస్థలకు నిధులు కేటాయించి తక్షణమే గ్రామాలు, మున్సిపాలిటీలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గాలి వస్తే గలగల వాన వస్తే వలవల అనే చందంగా ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలు వెలవెల బోతున్నాయని, రాజకీ య స్వార్థంతో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నా రని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, పట్టణ నాయకులు గుడిమెట్ల రజిత, నూతనంగా ఎన్నికైన శాఖ కార్యదర్శి ఒర్సు సీతారాములు, దేవుళ్ళ కృష్ణ, బైరవ నాగేశ్వరావు, దేవుళ్ళ మంగా, ఉప్పు రామకృష్ణ, బండారు కరుణ, బైర వెంకటే శ్వర్లు, దుగ్గిరాల బాలకిషోర్ తదితరులుపాల్గొన్నారు.

# మంత్రి నలమాదను పరామర్శించిన ఎంపీలు వద్దిరాజు, దీవకొండ





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** ఇటీవల తండ్రిని కోల్పోయిన మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావులు పరామర్శించారు. హైదరాబాద్ కొండాపూర్ సైబర్ మీడోస్ లోని తన చెల్లెలు నివాసంలో ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఎంపీలు రవిచంద్ర, దామోదర్ రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిలు ఆదివారం రాత్రి కలిశారు. ఈ సందర్భంగా వారు మంత్రి ఉత్తమ్ తండ్రి పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఆయన కుటుంబ సభ్యులను ఎంపీలు వద్దిరాజు, దీవకొండ, ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డిలు పరామర్శించి,తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గుండెపోటు మృతునికి ఆర్థిక సహాయం..!

- మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం: కిలారు జగన్మోహన్ రావు ప్రకటన..



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి:** శనివారంగుండెపోటు తో మరణించిన చింతకాని మండల పరిధిలోని చింతకాని ఎస్సీ కాలనీకి చెందిన యువకుడు వెంపటినవీన్ వయసు 30 సం? గుండెపోటుతో కిలారు జగన్మోహన్ రావు ప్రధాన అనుచరునిగా గుర్తింపు పొందారు దీంతో విషయం తెలిసిన చినారు జగన్మోహన్ రావు జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారు మనోహర్ మృతునికుటుంబాన్ని పరామర్శించి పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడికి బార్య నలుగురు కుమారులు వున్నారు రూ. 5000/-రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది నవీన్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందీ. ఈ పరామర్శ అంతిమ సంస్కారాలలో చింతకాని మండలం మాజీ ఎంపీటీసీ సభ్యులు రాంబాబు చింతకాని గ్రామ పెద్దలు జా నిమియ గందశిరి శ్రీను మాజీ వార్డుమెంబర్లు గందశిరి వెంకటేశ్వర్లు యస్ రహీమతుల్లా, నారపోగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పందిళ్ళపల్లిలో మహా అన్నదాన కార్యక్రమం



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి:** మండల పరిధిలోని పందిళ్ళపల్లి బొడ్రాయి సెంటర్ దుర్గాదేవి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లింగం ప్రభాకర్- సుగుణ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు వత్సవాయి జానకి రాములు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా లింగం ప్రభాకర్ అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక వనరులు సమకూరుస్తూ దుర్గాదేవి నవరాత్రులను ఘనంగా నిర్వహించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాడని కొనియాడారు. తన కుమారుడు లింగం స్టాలిన్ విదేశాల్లో ఉన్న ప్రతి నవరాత్రోత్సవాలకు స్వగ్రామం పందిళ్ళపల్లి వచ్చి తన తండ్రి పేరును అన్నదాన కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. పందిళ్ళపల్లి గ్రామం కుల, మతాలకు అతీతమని సోదర భావానికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఇనుకుళ్ళ నాగసూరారెడ్డి, లింగం రాంబాబు, లింగం వెంకటేశ్వర్లు, అలవాల నాగేశ్వరరావు, లింగం కోటేశ్వరరావు లింగం స్టాలిన్, నంబూరు జనార్దన్ రావు, ఎడ్ల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తా...

- **మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు**



**నేలకొండపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి :** పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తానని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. శనివారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉంటూ తన వంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు. వ్యవసాయ మార్కెట్ లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసే విషయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణంలోని ప్లాట్ ఫామ్ లో, గోడౌన్లలో రైతుల పంట ఉత్పత్తులను నిలువ చేసుకునేందుకు, విక్రయించుకునేందుకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలను సమకూర్చేలా తగిన చర్యలు తీసుకుంటానన్నారు. వ్యవసాయ మార్కెట్ ద్వారా అందించే సేవలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రూ.16లక్షల సాయం







**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఇటీవల కురిసిన వానలకు ఖమ్మం మున్నేరు పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న అనేకమంది వరదల్లో చిక్కుకొని సర్వస్వం కోల్పోయారు. ఇలాంటి వారికి అండగా నిలిచేందుకు కెమిస్ట్ డ్రగ్గిస్ట్ ఖమ్మం సిటీ అసోసియేషన్ మానవత్వం చాటుకుంది. అసోసియేషన్ ఆధ్వర్యంలో తమ యూనియన్ కార్మికులకు ఉద్యోగులకు బాధితులుగా మారిన యాజమాన్యాలకు ఆపన్న హస్తం అందించారు. ఖమ్మం సిటీ కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రగతి రమేష్, ప్రధాన కార్యదర్శి కె రాజారావు, ట్రెజరర్ సురేష్ బాబు, గౌరవ అధ్యక్షులు ఏ సత్యనారాయణ, కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పారుపల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఇంటూరి హరగోపాల్, ట్రెజరర్ బి నాగభూషణం, గౌరవ అధ్యక్షులు చెరుకూరి జనార్ధన్ రావు, హెూల్సేల్ కన్వీనర్ రమణమూర్తి, రిటైల్ డిస్ట్రిక్ట్ కన్వీనర్ కడవెండి శ్రీనివాస్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మౌలాలి, తదితరుల ఆధ్వర్యంలో 80 మంది బాధితులకు 16 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమ యూనియన్ సభ్యులు, ఉద్యోగులు, ఆపదలో ఉన్నప్పుడు అండగా నిలుస్తామని అన్నారు. మున్నేరు వరదలకు అనేకమంది బాధితులుగా మారారని ఈ నేపథ్యంలో తమ యూనియన్ అందరినీ ఆదుకుందని తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న బాధితులు మాట్లాడుతూ తమను ఆదుకున్న కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లాతో పాటు ఖమ్మం సిటీ బాధ్యులకు తమ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎఫ్.సి.ఐ. గోడౌన్స్ కార్మికుల అక్రమ బదిలీలను ఆపాలి

- **సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**





**ఖమ్మం, అక్టోబర్ 6, 2024:** ఎఫ్.సి.ఐ. కార్మికుల అక్రమ బదిలీలు ఆపాలని, అదే విధంగా ఒక్కసారే అందర్నీ బదిలీ చేయకూడదని వెబ్‌సైట్ కార్మికులు చేస్తున్న నిరసన సభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు గారు అన్నారు. తిరుపతి రెడ్డి అధ్యక్షత వహించిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా అనేక ఇబ్బందులను ఎదుర్కొని, ఎఫ్.సి.ఐ. సంస్థని నమ్ముకుని జీవిస్తున్న కార్మికులను బదిలీ చేయడం అనేది అత్యంత దుర్మార్గమని, బదిలీలను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికుల న్యాయ సమ్మతమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కార్పొరేట్ కంపెనీలకు ఎఫ్.సి.ఐ. ఆస్తులను కారు చౌకగా కట్టబెట్టాలనే కేంద్ర ప్రభుత్వ కుటిల ప్రయత్నాలను తిప్పి కొట్టాలని కార్మిక వర్గాన్ని కోరారు. ఈ సభలో సిఐటియు జిల్లా నాయకులు యర్రా శ్రీకాంత్, కళ్యాణ వెంకటేశ్వరరావు, వై.విక్రం, టి.విష్ణువర్ధన్, నాయకులు యర్రా మల్లికార్జున్, వేల్పుల నాగేశ్వరరావు, సుమన్వెల్ వెంకటేశ్వర్లు, రబ్బాని, లింగయ్య, కాశీం తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలు మానసిక సంతోషాన్ని శారీరక పటుత్వాన్ని పెంచుతాయి..

- **సీ.ఐ భూక్య రవికుమార్...**



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా ఎస్పి రామ్ నాథ్ కేకన్ ఐఏఎస్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం గార్ల బయ్యారం సిఐ భూక్య రవికుమార్ ఆధ్వర్యంలో గార్ల మండలంలోని మర్రిగూడెం శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఉన్న క్రీడా ప్రాంగణంలో పోలీస్ ప్రెస్ జట్ల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు , మ్యాచ్ లో గార్ల ప్రెస్ టీం టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోగా తొలుత బ్యాటింగ్ చేసిన పోలీస్ టీం 92 పరుగుల భారీ లక్ష్యాన్ని ఇవ్వగా గార్ల ప్రెస్ టీం 44 పరుగులకే ఆల్ అవుట్ అయింది లీగ్ మ్యాచ్ లో గెలుపొందిన పోలీస్ టీం బయ్యారం ప్రెస్ టీం కి 86 లక్ష్యాన్ని ఉంచగా బయ్యారం ప్రెస్ టీం చివరి 4 బంతులలో స్వల్ప తేడాతో విజయం సాధించింది, ఈ పోటీలో ప్రథమ స్థానంలో ఉన్న బయ్యారం ప్రెస్ టీం కి ప్రథమ బహుమతి ద్వితీయ స్థానంలో ఉన్న పోలీస్ టీం సీఐ బుక్యా రవికుమార్ బహుమతులను అందజేశారు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచిన బయ్యారం సిఐ తిరుపతికి సీఐ రవికుమార్ అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా గార్ల బయ్యారం సి.ఐ రవికుమార్ మాట్లాడుతూ క్రీడలు మానసిక సంతోషాన్ని శారీరక పరుత్వాన్ని పెంచుతాయని అలాగే గెలుపోటములు సర్వసాధారణమని పోలీసులు విలేకరులు స్నేహభావంతో కలిసి మెలిసి ఉండాలని క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి శారీరక పటుత్వాన్ని పెంచుతాయి తెలిపారు ఈ కార్యక్రమంలో గార్ల ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్, బయ్యారం ఎస్ఐ తిరుపతి, పోలీస్ సిబ్బంది గార్ల బయ్యారం మండలాల విలేకరులు పాల్గొన్నారు....

# తప్పులతడకతో డీఎస్సీ 2008 ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెన్సీ అభ్యర్థుల లిస్టు, సవరించి మరో లిస్టును ప్రకటించాలని డిమాండ్



**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి :** ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ డ్యూయల్ పోస్టులో ఎంపిక కాబడి అభ్యర్థుల పేర్లను జీవో నెంబర్ 161 రూల్ 15 ప్రకారం తొలగించకపోవడం వలన మాకు తీరని అన్యాయం జరిగిందని తొలగించకపోవడం వల్ల లిస్టులో పేరు రాలేదని వాపోయారు. వాస్తవానికి 30% డీఎడ్ నిబంధన వలన నష్టపోయిన బిఎడ్ అభ్యర్థుల పేర్లను చివరి కట్ ఆఫ్ మార్క్ను ను నుండి లెక్కించి ఉండి ఉంటే మా పేర్లు లిస్టులో ఉండేవని వాస్తవానికి 70:30 నిష్పత్తిలో డ్యూయల్ పోస్టు ల్లో ఎంపిక కాబడిన వారిని తొలగించి ఉంటే మీ పేర్లు అప్పటికే లిస్టులో ఉండేవని చెప్పారు. ఖమ్మం జిల్లాలో ఏజెన్సీ ఏరియా గిరిజన అభ్యర్థుల లిస్టు తయారీలో తప్పిదం జరిగిందని, జరిగిన తప్పిదాన్ని గుర్తించేలా అధికారుల ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లా సైట్ లో ఉంచిన 215 మంది అభ్యర్థులతో ప్రకటించిన లిస్టు తప్పులతడకతో ఉందని చెప్పుకొచ్చారు. ఆ లిస్టులో 70 శాతం టీచర్ ఉద్యోగ%శీ% చేస్తున్న వారి పేర్లే ఉన్నాయని తెలిపారు.వాస్తవానికి టీచర్ ఉద్యోగ%శీ% రాని పేర్లు ప్రకటించాల్సింది పోయి నామమాత్రంగా లిస్టు ప్రకటించి చేతులు దులిపేసుకున్నట్లు ఉందని వాపోయారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా డీఈఓ గారు నిజంగా నష్టపోయిన లీస్టును శాస్త్రీయబద్ధంగా పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాడు సమితి తుడుం దెబ్బ కల్తీ రాంప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసం భాస్కర్, చీమల శీను, సీతారాములు సీతారాములు తాటి రామారావు, ముక్తి శ్రీను, కుంజ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

